

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ
USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 69 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | బుధవారం 20 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్
మేనేజర్‌లా వ్యవహరిస్తా

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్లా వ్యవహరిస్తానన్న సీఎం చంద్రబాబు
- వేట నిషేధ సమయంలో 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీవీడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, తీర గ్రామాలకు మెటల్ రోడ్ల ప్రకటన

మిగతాది 2 పే...

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

"చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చేపల వేట నిషేధ కాలానికి గాను 1,30,796 మత్స్యకార కుటుంబాలకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని

మరో సిట్ ఏర్పాటు

- బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి
- ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు
- తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు

మిగతాది 2 పే...

జాతీయం, ఉష శ్రీ

తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. బండి భగీరథ్‌కు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి ప్రతిఫలంగా జస్టిస్

ఇప్పుడు ధర్నాలంటూ డ్రామాలా?

- పెట్రోల్ ధరలపై వైసీపీ ధర్నాలు ఓ పెద్ద డ్రామా అని విమర్శించిన సోమిరెడ్డి
- జగన్ హయాంలో దేశంలోనే అత్యధిక ధరలతో ప్రజలను దోపిడీ చేశారని ఆరోపణ
- మద్యం ధరలు పెంచి, కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు
- వైసీపీ నిరసనలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, సొంత పార్టీ నేతలే అసహనంగా ఉన్నారని వ్యాఖ్య
- జగన్‌పై ఉన్న అవినీతి కేసుల విచారణ వేగవంతం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడి

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైసీపీ నాయకులు చేస్తున్న ధర్నాలు ఓ పెద్ద డ్రామా అని, ఐదేళ్ల పాటు ప్రజల జేబులు గుల్ల చేసి ఇప్పుడు రోడ్డెక్కడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ హయాంలో తీవ్రస్థాయిలో దోపిడీ జరిగిందంటూ ధ్వజమెత్తారు. "జగన్ సీఎంగా ఉన్నప్పుడు పెట్రోల్, డీజిల్ ధరల్లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారు. అడ్డగోలుగా రోడ్ సెస్ వేసి, వ్యాట్ పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ధరలు పెంచిన మాట వాస్తవమే అయినా, దాన్ని పట్టుకుని మీరిప్పుడు ధర్నాలు చేస్తారా?" అని సోమిరెడ్డి ప్రశ్నించారు.

డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

- విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చన్న డీఎంకే అధినేత స్టాలిన్
- ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు
- ఓటమికి పూర్తి బాధ్యత వహిస్తూనే, డీఎంకే తిరిగి పుంజుకుంటుందని ధీమా
- ఓటమి కారణాలను విశ్లేషించేందుకు 36 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- సోషల్ మీడియాలో పార్టీ ఉనికిని పెంచుకోవాలని కార్యకర్తలకు సూచన....

జాతీయం, ఉష శ్రీ

పాత పేరు సార్థకం అవుతుంది

- కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో చంద్రబాబు సభ
- మత్స్యకార సేవలో భాగంగా 1.30 లక్షల కుటుంబాల ఖాతాల్లోకి రూ.262 కోట్లు జమ
- వేట నిషేధ భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం
- తీరం మనదే, వేట మనదేనని.. ఇతర రాష్ట్రాల మత్స్యకారులను అనుమతించేది లేదని స్పష్టీకరణ
- కావలికి పలు అభివృద్ధి పనుల మంజూరు
- వేదికపైనే అధికారుల పనితీరును సమీక్షించిన సీఎం

ఆంధ్రప్రదేశ్,ఉష శ్రీ : రాష్ట్రంలోని మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తన ప్రభుత్వ లక్ష్యమని, వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంటలో మంగళవారం జరిగిన 'మత్స్యకార సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని సుదీర్ఘ ప్రసంగం చేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార

భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది

మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా అనివిమర్శ

జాతీయం, ఉష శ్రీ

దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని

భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది

సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చని డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ జిల్లా కార్యదర్శులతో సమావేశమైన స్టాలిన్, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తన అంచనాలను వివరించారు. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో టీవీకేకు 107, దాని మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 5 సీట్లు ఉన్నాయి. డీఎంకే మిత్రపక్షాలైన వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్‌కు చెందిన 8 మంది ఎమ్మెల్యేలు బయటి నుంచి ప్రభుత్వానికి మద్దతిస్తున్నారు. వీటికి తోడు, గత వారం జరిగిన విశ్వాస పరీక్షలో ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసిన 25 మంది అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేల మద్దతు కూడా విజయ్ ప్రభుత్వానికి ఉంది. అయితే, ఈ సమీకరణాలు ఎంతకాలం నిలుస్తాయనే దానిపై డీఎంకే వర్గాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. బయటి నుంచి మద్దతిస్తున్న పార్టీలు వైదొలిగినా, రెబల్ ఎమ్మెల్యేలపై స్పీకర్ లేదా కోర్టు అనర్హత వేటు వేసినా ప్రభుత్వానికి రాజకీయ అస్థిరత తప్పదని ఆ పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే స్టాలిన్ తన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఈ ఓటమి తాత్కాలికమే. ప్రస్తుత ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు. సిద్ధంగా ఉండండి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మనం తిరిగి పుంజుకుని మళ్లీ గెలుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ఓటమికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నానని, కోలత్తూరులో తన ఓటమిని కూడా అంగీకరిస్తున్నానని తెలిపారు. "తమిళనాట సూర్యుడు (డీఎంకే గుర్తు) అస్తమించడు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించేందుకు, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించేందుకు 36 మంది సభ్యులతో ఒక కమిటీని కూడా స్టాలిన్ ఏర్పాటు చేశారు. అలాగే, సోషల్ మీడియాలో పార్టీ ఉనికిని పెంచుకోవాలని, ఒకప్పుడు టీ కొట్టులో చర్చించిన రాజకీయాలను ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అయితే, స్టాలిన్ వ్యాఖ్యలపై టీవీకే వర్గాలు స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి పూర్తికాలం కొనసాగేందుకు సరిపడా సంఖ్యాబలం ఉందని, రాజకీయ అస్థిరతకు అవకాశం లేదని ధీమా వ్యక్తం చేశాయి.

మరో సిట్ ఏర్పాటు

మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.

మేనేజర్‌లా వ్యవహరిస్తా

బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. సీఎం ప్రసంగిస్తుండగానే లబ్ధిదారుల ఫోన్లకు డబ్బులు జమ అయినట్లు సందేశాలు రావడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మత్స్యకారుల హక్కులు, వనరులపై పూర్తి అధికారం: "ఈ తీరం మనది, ఈ బోటు మనదే, ఇక్కడి సంపద కూడా మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు," అని ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా చెప్పారు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదని, తీరప్రాంతంలో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులను కాపాడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండుగా ఉన్నాయని, ఆ నీటి వనరుల్లో చేపల పెంపకం చేసుకునే హక్కును మత్స్యకారులకే కట్టబెట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిష్ సీడ్ అందించాలని మత్స్యశాఖను ఆదేశించినట్లు వెల్లడించారు. మత్స్యకారుల వేటను సులభతరం చేసేందుకు, 60 శాతం సబ్సిడీతో 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు సీవీడ్ సాగు: మత్స్యకార పురుషులతో పాటు, మహిళల ఆర్థిక సాధికారతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మత్స్యకార, డ్వాక్రా సంఘాల మహిళలకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో 'సీవీడ్' (సముద్రపు నాచు) సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని ఆయన హామీ ఇచ్చారు. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీవీడ్, తీరప్రాంత నిఘా కేంద్రం స్టాళ్లను ఆయన సందర్శించి, అధికారుల పనితీరును అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన: తీరప్రాంత అభివృద్ధిలో మత్స్యకారులను భాగస్వాములను చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నామని, దీని ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీతకు రూ. 6.19 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటుతో స్థానికులకే ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం: గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, మత్స్య రంగం కూడా తీవ్రంగా దెబ్బతిందని చంద్రబాబు ఆరోపించారు. "గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి కుట్రల వరకు వారిది విధ్వంసమే. ఆ విధ్వంసాన్ని సరిదిద్దడానికి మాకు 23 నెలలు పట్టింది. ఇప్పుడు రాష్ట్రం బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది" అని అన్నారు. రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని, రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు, తిరుపతి వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్ వస్తున్నాయని వివరించారు.

బీసీల సంక్షేమమే టీడీపీ డీఎన్ఏ: టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారని, వారికి దశాబ్దాల అనుబంధం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు, వడ్డెర్లకు, గీత కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి జీవన ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇప్పుడు ధర్నాలంటూ డ్రామాలా?

జగన్ హయాంలో విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ. 112 ఉంటే, పక్కనే ఉన్న కర్ణాటకలో రూ. 101 మాత్రమే ఉండేదని, అంటే లీటర్‌కు రూ. 11 చొప్పున ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. "నేను బెంగళూరు వెళ్లినప్పుడు, తిరిగొస్తూ కర్ణాటక బార్డర్‌లోనే కారు ఫుల్ ట్యాంక్ చేయించుకునేవాడిని. 50 లీటర్లకు రూ. 550 అదా అయ్యేవి. అంత దారుణంగా రాష్ట్రాన్ని లూటీ చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఒక్క పైసా కూడా పెంచలేదని, జగన్ పెంచిన పాత ధరల పాపాన్ని మోస్తూనే ఇప్పుడు వైసీపీ సిగ్గులేకుండా ధర్నాలు చేస్తోందని ధ్వజమెత్తారు. మద్యంపై 'జగనన్న టాక్స్' పేరుతో విపరీతంగా ధరలు పెంచి, నాసిరకం బ్రాండ్లు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని సోమిరెడ్డి ఆరోపించారు. ధరలు పెంచితే తాగడం తగ్గిస్తారనే వింత వాదనతో జనాన్ని బాదారని, పక్క రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకోకుండా కఠిన ఆంక్షలు విధించారని మండిపడ్డారు. "మేం చెప్పిన మందే తాగాలి అంటూ కల్తీ మద్యం అమ్మి, గత ఐదేళ్లలో 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోవడానికి, లక్షల మంది అనారోగ్యం పాలు కావడానికి కారణమయ్యారు. ఇన్ని అరాచకాలు చేసి ఏ ముఖం పెట్టుకుని రోడ్ల మీదకు వస్తున్నారు?" అని నిలదీశారు. రూ. 43,000 కోట్ల అవినీతి ఆరోపణలతో 13 సీబీఐ కేసుల్లో 15 ఏళ్లుగా జగన్ ప్రధాన ముద్దాయిగా ఉన్నారని, ఈ కేసుల విచారణ వేగవంతమై న్యాయం జరగాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. వైసీపీ నిర్వహించిన నిరసన కార్యక్రమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, వంద మందిని కూడా సమీకరించలేకపోయారని ఎద్దేవా చేశారు. "ధర్నాల్లో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలే 'ధరలు పెంచింది మనమే కదా, ఇప్పుడీ ధర్నాలేంటి?' అని గుసగుసలాడుకుంటున్నారు. ఇదీ వైసీపీ ప్రస్తుత పరిస్థితి" అని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

పాత పేరు సార్థకం అవుతుంది

కుటుంబాలకు అండగా నిలిచేందుకు 1,30,796 కుటుంబాలకు రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 262 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం గత ప్రభుత్వమిచ్చిన రూ.10 వేల భృతిని రూ.20 వేలకు పెంచామని గుర్తుచేశారు. ఒకప్పుడు వాణిజ్య వైభవంతో తులతూగి 'కనకపట్నం'గా పేరుగాంచిన కావలి, మళ్లీ తన పూర్వపు కీర్తిని సంతరించుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకెళ్లి, ఆ పేరును సార్థకం చేసుకోబోతోందని అన్నారు. ఇది కేవలం ఆశాభావం కాదని, తాము ఇస్తున్న స్పష్టమైన హామీ అని తెలిపారు.

కనకపట్నం' కావలికి వరాల జల్లు

స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విజ్ఞప్తి మేరకు, కావలి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి వరాల జల్లు కురిపించారు. ఈ ప్రకటనలతో కావలి భవిష్యత్ చిత్రం కళ్ళకు కట్టినట్టయింది.

25 మత్స్యకార గ్రామాలను అనుసంధానించేందుకు రూ. 6.27 కోట్లతో మెటల్ రోడ్ల నిర్మాణం.

రైతులు, మత్స్యకారులకు జీవనాధారమైన బకింగ్‌హామ్ కాలువ పూడికతీత పనులకు రూ. 6.9 కోట్లు.

ప్రాంతంలో దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యంత కీలకమైన 220/133/33 కేవీ సబ్‌స్టేషన్‌కు తక్షణ ఆమోదం.

ఈ పనుల విలువ రూ. 13 కోట్లకు పైగా ఉండటంతో, రాబోయే రోజుల్లో కావలి రూపురేఖలు మారనున్నాయని స్పష్టమైంది. దీనికి తోడు రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం, సమీప ఇండస్ట్రియల్ కారిడార్లతో ఈ ప్రాంతం అభివృద్ధికి మకుటాయమానంగా నిలుస్తుందని, కావలి నిజమైన 'కనకపట్నం'గా విలసిల్లుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

అలలపై బతుకులకు... రూ. 20 వేల అండ: ప్రాణాలను పణంగా పెట్టి, సముద్రపు అలలతో నిత్యం పోరాడే మత్స్యకార సోదరుల కష్టాలు తనకు తెలుసంటూ ప్రసంగం ప్రారంభించిన ముఖ్యమంత్రి, వారి కుటుంబాలకు అండగా నిలవడమే తన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఉద్ఘాటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, వేట నిషేధ భృతిని రూ.10,000 నుంచి ఏకంగా రూ.20,000కు పెంచుతున్నట్లు ప్రకటించి, సభా ప్రాంగణంలో హర్షాతిరేకాలు నింపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఇందుకోసం రూ. 262 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు తెలిపారు. "మీరు ధైర్యంగా వేటకు వెళ్ళండి. మీ కుటుంబాలను ఆదుకునే బాధ్యత నాది. మీ కష్టాన్ని గుర్తించి, గౌరవించే ప్రభుత్వం ఇది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

'తీరం మనదే.. వేట మనదే'.. పొరుగువారికి సింహగర్జన: మత్స్యకారుల హక్కుల పరిరక్షణ విషయంలో తన ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో ముఖ్యమంత్రి తన మాటల్లో స్పష్టం చేశారు. "తీరం మనదే, బోటు మనదే, వేట మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు అక్రమంగా ప్రవేశిస్తే ఉపేక్షించేది లేదు. వారిని వెంటాడతాం, వేటాడతాం. మన మత్స్యకారుల సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. తీరప్రాంతంలో నిఘాను పటిష్ఠం చేస్తామని, పెట్రోలింగ్ బోట్ల సంఖ్యను పెంచుతామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, మత్స్యకారుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, 60 శాతం సబ్సిడీతో 200 అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో మత్స్యకారులు ఆనందంతో కేరింతలు కొట్టారు.

సముద్రపు నాచుతో మహిళల జీవితాల్లో మార్పు: కేవలం తక్షణ సాయంతోనే సరిపెట్టకుండా, మత్స్యకారులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలబెట్టడమే తన లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "సముద్ర గర్భంలో అపార సంపద దాగి ఉంది. దానిని మీ అభివృద్ధికి సోపానంగా మారుస్తాను. మగవారు వేటకు వెళ్తే, మన ఆడబిడ్డలు తీరంలోనే ఉంటూ అదనపు ఆదాయం సంపాదించే మార్గం చూపిస్తాను" అంటూ సముద్రపు నాచు (సీవీడ్) సాగు ప్రాజెక్టును ఆవిష్కరించారు. "ఈ సీవీడ్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్ ఉంది. మన డ్వాక్రా మహిళలకు ఆధునిక సాంకేతికత అందించి, దీని సాగులో శిక్షణ ఇప్పించి, వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాను. మీ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కల్పించే బాధ్యత నాది. నేను మీకు ముఖ్యమంత్రినే కాదు, ఒక 'మార్కెట్ మేనేజర్'గా కూడా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు.

వేదికపైనే అధికారులకు క్లాస్.. పాలనలో పరుగు : తన పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తానని చెప్పడమే కాదు, చంద్రబాబు దానిని వేదికపైనే ఆచరించి చూపారు. నెల్లూరు జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై ప్రజల సంతృప్తి శాతాన్ని విశ్లేషిస్తూ, అధికారులకు అక్కడికక్కడే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక సంతృప్తి శాతం సాధించిన జిల్లా కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులను పేరుపేరునా అభినందించారు. అదే సమయంలో, ఆర్టీసీ, దేవదాయ, గ్రామీణ నీటి సరఫరా వంటి శాఖల్లో పనితీరు మెరుగుపరుచుకోవాలని సున్నితంగా సూచించారు. "ప్రజాసేవలో అలసత్వం వద్దు. ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి" అని హితవు పలికారు.

ఎమ్ ఎస్ ఎం ఈలు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

భీమవరం: (ఉషశ్రీ) మే 19: కలెక్టరేట్ లోని చాంబర్ నందు మంగళవారం ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రేపు నిర్వహించనున్న వర్క్ షాప్ అవగాహన కార్యక్రమంపై జిల్లా పరిశ్రమల శాఖ అధికారితో సమీక్షించారు. భారత ప్రభుత్వ శాస్త్ర ఉ సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన డీఎస్ఐఆర్ సంస్థ ఆధ్వర్యంలోని ఎన్ ఆర్ డి సి, ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో "ఆవిష్కరణల ద్వారా ఎంఎస్ఎంఇ/ స్టార్టప్‌ల బలోపేతం. మేధో సంపత్తి హక్కులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ ఉ వాణిజ్యీకరణ" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుందని ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం రేపు మే 20 ఉదయం 10 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం ఎం ఎస్ ఎం ఈ మరియు స్టార్టప్‌లకు మేధో సంపత్తి హక్కులు అయిన పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్లు, కాపీరైట్స్, జిఐ, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, వాణిజ్యీకరణ అవకాశాలు మరియు ఆవిష్కరణల ప్రోత్సాహంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రత్యేక ఐపి ఉ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ క్లినిక్ ద్వారా మార్గదర్శకత్వం కూడా అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎన్ ఆర్ డి సి సైంటిస్ట్ ఉ ఇన్‌ఛార్జ్, ఓ ఆర్ సి భువనేశ్వర్ ఎన్ ఆర్ డి సి ప్రాజెక్ట్ హెడ్, పాలకొల్లు ఏపీ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పాల్గొననున్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని స్పష్టం చేశారు. ఎమ్ ఎస్ ఎం ఈలు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు మరియు సంబంధిత సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ లింకు నందు రిజిస్ట్రేషన్ https://forms.gle/ 9ZasHfVDox29N69g7 చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది

- సముద్రంలో చేపల వేట నిషేధిత కాలంలో మెరైన్ మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా
- జిల్లాలో అర్హులైన 1,774 మత్స్యకార కుటుంబాలకు రూ.3.55 కోట్లు లబ్ధి
- ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ) మే 19: కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత నెల్లూరు జిల్లా సున్ని పెంటలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న "మత్స్యకారుల సేవలో" కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. అనంతరం జిల్లాలోని 1,774 మెరైన్ మత్స్యకార కుటుంబాలకు రూ.3,54,80,000ల వేట నిషేధిత భృతి నమూన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకు చేపల సంరక్షణ మరియు సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణ దృష్ట్యా సముద్రంలో చేపల వేట నిషేధం కొనసాగుతుందన్నారు. ఈ సమయంలో మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. జిల్లాలోని 1,774 మత్స్యకార కుటుంబాలకు సంబంధించి సుమారు రూ.3.55 కోట్ల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. వేట విరామ సమయంలో మత్స్యకారులు తమ బోట్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు వలల నాణ్యతను పరిశీలించుకోవాలని సూచించారు. అదేవిధంగా సముద్రపు నాచు (సీ వీడ్) పెంపకం వంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని మత్స్యకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు ఎల్.ఎల్.ఎన్. రాజు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మైల వసంతరావు, ఉపాధ్యక్షులు బాలాజీ, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలతో విచారణకు హాజరుకావాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్

భీమవరం: (ఉషశ్రీ) మే 19 జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ప్రకటించిన నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో భాగంగా నిషేధిత భూముల జాబితా (22-ఏ)కు సంబంధించిన దరఖాస్తులపై ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూ వివాదాల పరిష్కారానికి సంబంధించి వచ్చిన వినతులను పరిశీలించారు. విచారణ సందర్భంగా మొత్తం 15 దరఖాస్తులను పరిశీలించగా, అందులో 8 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మిగిలిన 7 కేసులు అవసరమైన పత్రాలు, ఆధారాలు సమర్పించక పోవడంతో తదుపరి విచారణ కోసం వచ్చే వారానికి వాయిదా వేసినట్లు వెల్లడించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆదంగల్, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్ (ఖీవీదీ), పన్ను రసీదులు తదితర అవసరమైన రికార్డులను పూర్తి స్థాయిలో సమర్పించాలని సూచించారు. అన్ని ఆధారాలు సమర్పించిన పక్షంలో కేసుల పరిష్కారం వేగవంతంగా జరిగి రైతులకు న్యాయం త్వరితగతిన అందుతుందని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా 22-ఏ జాబితాలో ఉన్న భూములపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా విచారణలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా పీహెచ్సిలు

- 34 పిహెచ్సిలో 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 'A' గ్రేడ్
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: (ఉషశ్రీ)మే 19: పశ్చిమ గోదావరి జిల్లా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి మరోసారి జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థ ప్రతిష్టను నిలబెట్టాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తాజా పనితీరు అంచనాల్లో జిల్లాలోని 34 పీహెచ్సిలలో 33 కేంద్రాలు 'ఊ' గ్రేడ్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర పర్యవేక్షణ, వైద్య సిబ్బంది కృషి, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పమే ఈ విజయానికి కారణమని కలెక్టర్ తెలిపారు. అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ సేవలు, ప్రసవాలు తదితర కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా పీహెచ్సిలు పనితీరును అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు. పీహెచ్సీల పనితీరును అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల నిర్వహణ, టీకాల కార్యక్రమం, తల్లి-శిశు సంక్షేమ సేవలు, వ్యాధి నిరోధక చర్యలు వంటి పలు కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా అంచనా వేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని కలెక్టర్ అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందించడంలో పీహెచ్సీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి పనితీరును కొనసాగిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన, సమగ్ర వైద్య సేవలు

అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సేవా తత్వంతో పనిచేసి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

పాలకొల్లు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు పర్యటన

పాలకొల్లు: (ఉషశ్రీ) మే 19, రూ. 12 కోట్ల 90 లక్షలు సాధారణ నిధులతో పాలకొల్లు నియోజకవర్గ, పాలకొల్లు మండలం లోని పాలకొల్లు పట్టణం, శివదేవుని చిక్కాల, పూలపల్లి గ్రామాలలో సిసి మరియు బి. టి రోడ్లు (మూడు ఆర్ అండ్ బి పనులు) నిర్మాణ పలు అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర రహదారులు, భవనములు మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖామాత్యులు బిసి జనార్దన్ రెడ్డి మరియు రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. నిర్మల రామానాయుడు కలిసి శిలాఫలాకానికి శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. మంత్రులకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాల మధ్య వేద మంత్రాలతో ప్రజలు, కూటమి నాయకులు స్వాగతం పలికారు. స్థానికనాయకులు ఇరువురు మంత్రులకు జోడేడ్ల కొండపల్లి బొమ్మను బహుకరించ్చారు .

సాధారణ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు :- రూ. 5 కోట్ల 90 లక్షల తో పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల నుండి తిళ్ళపూడి పోవు రహదారి వరకు సిసి రోడ్డు మరియు బి.టి రోడ్డు నిర్మాణ పనులు. రూ. 3 కోట్ల తో పూలపల్లి నుండి పాలకొల్లు వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన. రూ. 4 కోట్ల రూపాయలతో పాలకొల్లు పట్టణం లో బ్రాడిపేట బైపాస్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. పెట్రోల్, డీజిల్ కొరత నేపథ్యంలో శివదేవుని చిక్కాల గ్రామం నుంచి పాలకొల్లు పట్టణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బైకులపై ఇరువురు మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైనారు. పాలకొల్లు పట్టణంలో దేశాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ దాసిరాజు, ఆర్ అండ్ బి ఎస్ ఇ, మండల రెవిన్యూ అధికారి వై. దుర్గా కిషోర్, డి ఇ, ఎ ఇ, డిప్యూటీ యం పి డి ఓ టి. మూర్తి బోస్, ఎ పి యం ఆచారి, పెద్దఎత్తున డ్వాక్రా మహిళలు, టిడిపి నాయకులు అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 399 భూ సమస్యల పరిష్కారం

- ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందిస్తున్న జిల్లా యంత్రాంగం
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ) మే 19: ప్రజలకు భూ సంబంధిత సమస్యలపై వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 18 విడతలుగా నిర్వహించిన క్లినిక్స్‌లో మొత్తం 399 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు అనుబంధంగా రెవెన్యూ క్లినిక్స్‌ను సమాంతరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం, ప్రజలకు రెవెన్యూ సేవలను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా 2026 మే 18 వరకు మొత్తం 18 విడతలుగా రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించబడినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా ఈ కాలంలో మొత్తం 684 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో 261 దరఖాస్తులను పరిష్కరించగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 138 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న 285 దరఖాస్తులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. డివిజన్‌ల వారీగా పరిశీలిస్తే, భీమవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుండి 294 దరఖాస్తులు అందగా, వాటిలో 107 దరఖాస్తులను పరిష్కరించామని, 55 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 132 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. అలాగే నరసాపురం డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల నుండి 253 దరఖాస్తులు అందగా, 104 దరఖాస్తులను పరిష్కరించామని, 50 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 99 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 137 దరఖాస్తులు అందగా, 50 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 33 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 54 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులన్నీ సంబంధిత అధికారులచే వివిధ స్థాయిలలో పరిశీలనలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పూర్తి స్థాయిలో వాస్తవాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తున్నందున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

నాటకాలు ఆడుతోంది కూటమి ప్రభుత్వమే...

వెలంపల్లిపై మాట్లాడే అర్హత బేగ్‌కు లేదు!

ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్

విజయవాడ, (ఉషశ్రీ), మే 19 నాటకాలు ఆడుతోంది కూటమి ప్రభుత్వమేనని, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌పై విమర్శలు చేసే అర్హత టీడీపీ నేత ఎం.ఎస్. బేగ్‌కు లేదని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంటే దానిని ''నాటకాలు'' గా అభివర్ణించడం కూటమి నేతల అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. ప్రజల తరపున వైఎస్సార్సీపీ, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ నిరసనలు వ్యక్తం చేస్తుంటే కూటమి నేతలు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. ఢిల్లీలో లొంగుబాటు.. ఆంధ్రాలో దోపిడీ రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కూటమికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు పెరిగిన ధరలపై ఢిల్లీలో ఎందుకు స్పందించడం లేదని హరీష్ కుమార్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీలో లొంగిపోయి, రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపుతూ దోపిడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ధరల పెరుగుదలను ప్రశ్నిస్తే తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారం కోసం నిన్నటివరకు బీజేపీని విమర్శించిన చంద్రబాబు నాయుడు, ఈరోజు అదే బీజేపీతో చేతులు కలపడం ఊసరవెల్లి రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. గతంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం మానేసి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

విచారణల పేరుతో బెదిరింపులా?: మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌పై విచారణలు జరిపిస్తామంటూ ఎం.ఎస్. బేగ్ "బాంబులు పేల్చడం" హాస్యాస్పదమని హరీష్ కుమార్ వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో పశ్చిమ నియోజకవర్గం, దేవాదాయ శాఖలో జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తప్పుడు ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడిచినా ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా, తమ ఉనికిని కాపాడుకోవడానికి కూటమి నేతలే రోడ్డెక్కుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిగా హుందాగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాస్ వ్యక్తిత్వాన్ని విమర్శించే స్థాయి ఎం.ఎస్. బేగ్‌కు లేదని హరీష్ కుమార్ అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకుని, పెరిగిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని, లేనిపక్షంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

సెంట్రల్ జీఎస్‌టీఈ గుంటూరు కమిషనర్‌గా అరుణ్ రిచర్డ్

గుంటూరు, మే 19: సెంట్రల్ జీఎస్‌టీఈ గుంటూరు కమిషనరేట్ నూతన కమిషనర్‌గా ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) అధికారి అరుణ్ రిచర్డ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరులోని కన్నావారితోట ప్రాంతంలోని జీఎస్‌టీఈ ప్రధాన కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అరుణ్ రిచర్డ్ 2007 సివిల్ సర్వీసెస్ బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి. బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన విశాఖపట్నం జీఎస్‌టీఈ, కస్టమ్స్ జోన్ పరిధిలోని ఐదు కమిషనరేట్లకు అప్పీలెట్ అథారిటీగా, సెంట్రల్ ట్యాక్స్ మరియు కస్టమ్స్ అప్పీల్స్ కమిషనర్‌గా సేవలందించారు. అక్కడి నుంచి బదిలీపై గుంటూరు కమిషనరేట్‌కు వచ్చారు. ఆయన మాతృభాష తెలుగు. సెంట్రల్ జీఎస్‌టీఈ గుంటూరు కమిషనరేట్ పరిధిలో కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలు ఉన్నాయి. ఈ పరిధిలోని ఐదు జీఎస్‌టీఈ డివిజన్ కార్యాలయాలు, 36 జీఎస్‌టీఈ రేంజ్ కార్యాలయాలకు కమిషనర్ ప్రాతినిధ్యం వహిస్తారు. కమిషనర్ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్లు, సంయుక్త కమిషనర్లు, డిప్యూటీ మరియు అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లు మరియు పరిపాలనా వ్యవహారాలపై దృష్టి సారించనున్నారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ రిచర్డ్‌ను శాఖలోని వివిధ హోదాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్, పీఆర్వో ఆర్.పి.పి కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

జనవాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బుట్టాయిగూడెం (ఉష శ్రీ) మే 19 ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుండి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బుట్టాయగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు అధికారులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మత్తులు, విద్యుత్ సమస్యలు, ఉపాధి హామీ పనులు, వైద్య సేవలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల నమ్మకంతోనే తాము ప్రజాప్రతినిధులుగా ఉన్నామని, ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై వారి సమస్యలను స్వీకరించి పరిష్కరించాలనే ఉద్దేశంతో 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా స్పందనతో వ్యవహరించాలని, ప్రతి వినతిపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవల మెరుగుదల, విద్యా రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనవాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

సమస్యలను ఓర్పుతో విని స్పందించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, తహసీల్దార్ రాధాకృష్ణ, పలు శాఖల అధికారులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టీడీపీ నాయకులు కృష్ణమోహన్, కరాటం సునీల్, మారిశెట్టి అనిల్, కొప్పుల రాజేష్, పూనెం రాజా, తీగల గోపాలకృష్ణ, త్రుష్టి వెంకటేష్, సింగంశెట్టి మనోహర్, పద్మరాజు, నాగు, ఏలేటి ఏడుకొండలు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 19 శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక భాగంలో సర్వే నంబర్ 272-1ఏ , 1బి లో ఏర్పాటు చేయనున్న డిపిఆర్ సి -- జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధుల ద్వారా సుమారు రూ.2 కోట్ల వ్యయంతో, 8735 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మించబడనుంది. భవిష్యత్తులో ఈ కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతి నిధులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ నున్నాయి. గ్రామీణ పాలనలో సామర్థ్య వృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం మరియు సమర్థవంతమైన పరిపాలనకు ఈ కేంద్రం కీలక వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు డీపీఆర్ సి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ సీఈఓ పి. విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ మల్లికార్జున, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి మురళీ మోహన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవ్
- జనగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి
- ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం, (ఉషశ్రీ) మే 19 విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణన కార్యక్రమం ప్రజల సంక్షేమానికి అత్యంత కీలకమైనదని, ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల భీమవరం పట్టణంలో విధులు నిర్వహిస్తున్న స్వర్ణ అవార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ కె.వి.ఆర్.కిషోర్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన వివరాలను ఏపీజీఏఏ జిల్లా శాఖ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్‌లోని చాంబర్ నందు ఇన్చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనగణన కార్యక్రమం దేశంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను సేకరించే బాధ్యత నిర్వహిస్తున్నందున వారికి ప్రజలు సహకరించాలని కోరారు. భీమవరం 25వ వార్డు ఎస్పీ స్ట్రీట్ లో విధులు నిర్వహిస్తున్న కె.వి.ఆర్. కిషోర్‌పై జరిగిన దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని, ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో మే 17న ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్న ఆయన, జనగణనకు వచ్చిన సిబ్బందిపై ప్రజలకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని లేదా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. జనగణన వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజల సహకారం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇన్చార్జ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ జీఏఏ జిల్లా అధ్యక్షులు వై.మోహన్ రావు, జిల్లా కార్యదర్శి జి. జక్రయ్య, స్వర్ణ అవార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ కె.వి.ఆర్. కిషోర్, భీమవరం తాలూకా కార్యాలయం సభ్యులు యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో మహిళలకు క్రైమ్ ఎగైనెస్ట్, ఫోక్స్ పై అవగాహన: సీఐ కాళీ చరణ్

ఆకివీడు: (ఉషశ్రీ) మే 19 చట్టాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆకివీడు సీఐ కాళీ చరణ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలకు అవగాహన చట్టాలపై కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఎప్పటికప్పుడు సమాజంలో జరుగుతున్న నేరాలు-ఘోరాలు పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు వెన్నంటి చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని తప్పుతో పట్టించకూడదని ఆయన సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండాలన్నారు. మొబైల్ అనే భూతాన్ని పిల్లలకు దూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలు ఏమి చేస్తున్నారు అనేదాన్ని గమనించాలన్నారు. ఎటువంటి కష్టం వచ్చినా పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్, ఎస్సై హనుమంతు నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపితే సీజ్ ఆకివీడు సీఐ కాళీ చరణ్

ఆకివీడు (ఉషశ్రీ) మే 19 మోటార్ సైకిల్ లకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే బండి సీజ్ చేస్తామని ఆకివీడు సీఐ కాళీ చరణ్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి స్థానిక వెలమపేట రామాలయం సెంటర్లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే మైనర్లు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మోటార్ సైకిల్స్ ఇవ్వకూడదని సూచించారు. ఎస్సై హనుమంతు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పీడిత ప్రజల విముక్తికి సుందరయ్య పోరాటం: గోపాలన్

ఆకివీడు: (ఉషశ్రీ) మే 19 పీడిత ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి.సుందరయ్య గారు అని జూవీ పార్టీ జిల్లా కార్యదర్శి జీచీఎ గోపాలన్ అన్నారు. ఆకివీడు లో సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య గారు తన జీవితాన్ని పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు.పిల్లలు ఉంటే స్వార్థం పెరుగుతుందని పిల్లలు కూడా వద్దనుకున్నారని అన్నారు. దక్షిణ భారత దేశంలో జూవీ పార్టీ ని నిర్మాణం చేయడం లో ఎనలేని కృషి చేశారన్నారు.ఆయన జీవితం అంతా అతి సామాన్యం గా జీవించారని అన్నారు.ఇప్పుడు అధికారంలో ఉన్న నాయకులు అందరూ మాటలు తప్ప ఆచరణ లేని వారని,కానీ సుందరయ్య గారు చాలా నిరాడంబరంగా జీవితం గడిపారన్నారు.ఈ కార్యక్రమంలో జూవీ పార్టీ ఏరియా కార్యదర్శి ఖు నాయుడు,ూఖ. వలి,ణ. రవితేజ,ూ. ఉదయకుమారి,దీ కళ్యాణి,ూ. కిసింజెర్ దీ.రాంబాబు,+. ధనుష్,+. లావణ్య,ూ.సూరిబాబు,దీ. సుబ్బారావు,ూ.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి: రంపచోడవరంలో వైఎస్సార్‌సీపీ ఆందోళన

రంపచోడవరం, మే 19.05.2026 ఉష శ్రీ ప్రతినిధి వెంకట్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రంపచోడవరంలో సోమవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టాయి. రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల ముందు కూటమి నాయకులు సాధ్యం కాని హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలి" అనే నినాదాలతో కూడిన బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు.

పేదల పక్షపాతి,కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,స్వాతంత్ర్య సమరయోధుడు, పేదల పాలిటి ఆశాజ్యోతి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా.. పామూరులోని మమ్మీ డాడీ సెంటర్ నందు మంగళవారంసిపిఎం ఆధ్వర్యంలోఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా కందుకూరు రోడ్డు లోని జెండాను శాఖ కార్యదర్శి వై వి నారాయణ పూల బజార్ పార్టీ జెండాను షేక్ మహబూబ్ పీరా, అబ్దుల్ కలాం సెంటర్ జెండాను షేక్ అల్లా భక్షు, డి.వీ పాలెం జెండాను షేక్ ఖాసిం సాహెబ్ పార్టీ ఆఫీస్ జెండాను మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాష, ఆవిష్కరించారు.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా సయ్యద్ హానిఫ్, మాట్లాడుతూ.. కామ్రేడ్ సుందరయ్య చిన్నప్పటినుండి సామాజిక వీవ క్షత రూపాల మీద తన ఇంటి నుండే ప్రారంభించి బడుగు బలహీన వర్గాలను తమ హక్కుల కోసం సమసమాజ నిర్మాణం కోసం అనేక పోరాటాలు చేశారని కమ్యూనిస్టు విలువలు నిబద్ధత కలిగి ఆదర్శప్రాయుడని ప్రతి కమ్యూనిస్టు సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొమ్మలపాటి మాల్యాద్రి , శంకర్, సయ్యద్ షమ్మీ రమ్మీజా, మదారమ్మ, మల్లేశ్వరి మస్తానమ్మ తిరుపతయ్య,వెంకట్రావు,ఉదయ్, పి రామయ్య,సిహెచ్ వెంకటేశ్వర్లు, గౌస్ బాషా, దేవరాజు నారాయణ, తదితరులు పాల్గొన్నారు

శ్రీ యోగి నారేయణ మఠం ను దర్శించుకున్న జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి కుటుంబ సభ్యులు

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మే 19 కర్ణాటక రాష్ట్రంలోని చిక్ బళ్ళా పూర్ జిల్లా చింతామణి తాలుక కైవారం నందు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ యోగి నారేయణ మఠం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ దంపతులు. అనంతరం మఠం నిర్వాహకులు ఆకుపాటి దంపతులను ఘనంగా సన్మానించి, వేద ఆశీర్వచనలతోపాటు తీర్థప్రసాదాలు వారి దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీ యోగి నారేయణ మఠం ను సందర్శించడం, ప్రత్యేకపూజలు నిర్వహించడం, స్వామివారి జీవిత చరిత్రను అర్చకుల ద్వారా తెలుసుకోవడం మహద్భాగ్యాన్ని కలిగించిందని అన్నారు. స్వామివారి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

టి. నగరపాలెం గ్రామం లో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ యల్లారమ్మ తల్లి గ్రామ దేవత పండుగ మహో త్సవం

యల్లారమ్మ తల్లి గ్రామ దేవత ను దర్శించుకున్న సిరమ్మ

ఉష శ్రీ విజయనగరం మండల ప్రతినిధి భీమిలి మే 19 : భీమిలి నియోజకవర్గం లోని, భీమిలి మండలంలోని టి. నగరపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ యల్లారమ్మ తల్లి గ్రామ దేవత పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సాయంత్రం జరగనున్న సంబరానికి ముందుగా,ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య ఆలయానికి చేరుకున్న వీరు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి గీతాలతో, అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ యల్లారమ్మ తల్లి గ్రామ దేవత పండుగను కళ్లారా వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎస్.ఈ.సీ. నెంబర్ దాట్ల పెదబాబు గారు, టి. నగర్ పాలెం గ్రామ సర్పంచ్ శేఖర్, ఎంపీటీసీతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం దేశానికే గర్వ కారణం.

పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు

ఉష శ్రీ పామురు ప్రతినిధి రజియా సయ్యద్ మహానాడు పై తీసుకున్న నిర్ణయం మరోసారి దేశానికి ఆదర్శంగా గర్వకారణంగా నిలిచిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే విధంగా అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని పామూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు కొనియాడారు. మంగళవారం ఆయన తమ కార్యాలయంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎంతో ఉత్సాహంగా నిర్వహించే మహానాడు పండుగను దేశ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్పందిస్తూ మహానాడు పండుగను పర్చువల్ పద్ధతిలో నిర్వహించాలనేది తీసుకున్న నిర్ణయం గొప్ప బాధ్యతాయుతమైనదిగా పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ లేని విధంగా ప్రజల ప్రయోజనాలను ముందుగానే ఆలోచిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా నిలిపిన నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం నిజంగా అభినందనీయమైనది. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మహానుడు అనేది భావోద్వేగపూరిత వేడుక అయినప్పటికీ దేశ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరు స్వాగతించి అభినందించాల్సిన అవసరం ఉంది. 2006 పర్చువల్ పద్ధతిలో మహానాడు నిర్వహణ రెండు రోజులపాటు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ పొదుపు చర్యల్లో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్లో ప్రత్యేక స్టేజి ఏర్పాటు చేసి ఆన్లైన్లో మహానాడు నిర్వహణ రాష్ట్రవ్యాప్తంగా 1,845 కస్టర్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనే విధంగా ఎన్టీఆర్ భవన్ నుంచి పాలిట్ బ్యూరో సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొనే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు సాంకేతికతను వినియోగిస్తూ సాంప్రదాయాన్ని కొనసాగించే వినూత్న ఆలోచనతో తెలుగుదేశం పార్టీ మరోసారి దేశానికే మార్గదర్శంగా నిలిచిందని పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు అన్నారు.



మిరియం బాబు హత్యకు భూవివివాదాలే కారణం లొంగిపోయిన ముద్దాయిలు

ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. మిరియం బాబు హత్యకు భూవి వివాదాలే కారణం లొంగిపోయిన ముద్దాయిలు విలేకరుల ముందు హాజరు పరచిన సిఐ వినోద్ కుమార్ ఎస్సై వెంకటేశ్వర్ నాయక్ ఈనెల 15వ తేదీ సిఎస్పురం మండలం పెదగోలు పల్లి గ్రామానికి చెందిన మిరియన్ బాబు హత్య కేసులో ముద్దాయిలైన చిలంకూరి రమేష్ రెడ్డి నల్లపు రామాంజనేయులు విఆర్ఓకే మాలాద్రి ఎదుట లొంగిపోయినట్లు హత్యకు కారణం భూవివాదాలేనని సిఐ వినోద్ కుమార్ తెలిపారు మంగళవారం నాడు సర్కిల్ కార్యాలయంలో సిఎస్పురం ఎస్సై వెంకటేశ్వర్ నాయక్ తో కలిపి నిర్వహించిన విలేకరుల సమావేశంలో హత్యకుగల కారణాలను సిఐ వెల్లడించారు గ్రామంలో గల కోర్టు పరిధిలో ఉన్న నాలుగు ఎకరాల పొలంలో మృతుడి తండ్రి మిరియం వెంకటేశ్వర్లు మరి కొంతమంది కలిసి ట్రాక్టర్ తో కట్టడానికి ధ్వంసం చేస్తుండగా ముద్దాయి అడ్డుపడి ఘర్షణకు దిగారు ముద్దాయి అయిన చిలంకూర్ రమేష్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా మీరే వెంకటేశ్వర్లను కుమారుడు బాబును అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో ఘర్షణ పడి వెంకటేశ్వర్లు కత్తితో పొడవుగా గొంతు పై గాయం అయింది అనంతరం అటుగా వస్తున్న బాబును తన వద్ద ఉన్న మొద్దుకత్తితో గొంతుపై చాతి పై పొడవగా తీవ్ర గాయాలు ఇవ్వటంతో పామూరు వైద్యశాల తరలిస్తుండగా మృతి చెందినట్లు సిఐ తెలిపారు హత్య

చేసిన చిలంకూర్ రమేష్ రెడ్డి కత్తితో సహా పరారై కొట్టాలపల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు నల్లపు రామాంజనేయులు వద్ద ఆశ్రమం పొందగా ఇరువులు కలిసి రక్తపు మరకలైన బట్టలను కాల్చివేసి అక్కడి నుంచి పరారేనట్లు తెలిపారు అతడు భార్య ధనలక్ష్మి తల్లి రామాంజమ్మ లను ముద్దాయిలుగా చేర్చినట్లు పేర్కొన్నారు పరారీలో ఉన్న ముద్దాయి చిలంకూరి రమేష్ రెడ్డి అతనికి ఆశ్రయమిచ్చి సాక్షాలు చెరిపివేసే0దుకు సహకరించిన నల్లపు రామాంజనేయులు ను సిఎస్పురం మండలం పెదగోగులపల్లి కరెంట్ ఆఫీస్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం వీఆర్వో కొండాబత్తిన మాల్యాద్రి సమక్షంలో అదుపులో తీసుకున్నట్లు ఆయన తెలిపారు సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసు లో ఎవరెవరి సహకారం ప్రోత్సాహం ఉందో త్వరలో తేల్చి ఎవరి ప్రమేయం అయినా ఉన్నట్లయితే వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీఐ వినోద్ కుమార్ ఎస్సై వెంకటేశ్వర్ నాయక్ తెలిపారుయి సరయును ఘనంగా సన్మానించారు

గీతంలో ఇంటర్ విద్యార్థులకు డిగ్రీ కోర్సులు

భీమునిపట్నం, ఉష శ్రీ: ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, బి.ఫార్మశీ కోర్సులతో పాటు బిబిఏ, బికామ్, బిఎస్సీ, బిసిఏ మరియు బిఏ, లా, నర్సింగ్, ఫిజియోథెరిపి మరియు పారామెడికల్ కోర్సులలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. దీనికి గాను జాతీయ స్థాయిలో ఈ నెల 31వ తేదీన ప్రవేశ పరీక్షలను (గ్యాట్-2026) నిర్వహించనున్నామని పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్ విద్య పట్ల ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఏ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఏ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఏ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సులతో పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు ఆడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. అలాగే 3సంవత్సరాల బిసిఏ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ ప్రాంగణంలో బిఎస్సీ మెడికల్ ల్యాబోరేటరీ టెక్నాలజీ, బిఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరిపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి సంబంధించి గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ ఞఞఞ.ౌఞౄఎ.వఎబ ను పరిశీలించవచ్చునన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి మే 29వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

త్రిపురాంతకంలో 'సిండికేట్' దందా

ఎంఆర్పి కంటే అధిక ధరలకే మద్యం విక్రయాలు.. పట్టించుకోని అధికారులు!

త్రిపురాంతకం ఉష శ్రీ మే 19 :- మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం: మండల కేంద్రం లో మద్యం వ్యాపారుల ఆగడాలు మిన్నంటుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, మద్యం బాటిళ్లపై ఉన్న గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్పి) కంటే అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. బ్రాండ్లను బట్టి ప్రతి సీసాపై రూ. 10 నుండి రూ. 40 వరకు అదనంగా గుంజుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు.

బెల్ట్ షాపుల హల్చల్ ఇష్టారాజ్యంగా ధరలు! త్రిపురాంతకం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదనపు వసూళ్లు: క్వార్టర్ బాటిల్‌పై రూ. 10, హాఫ్ బాటిల్‌పై రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 40 లేదా అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు. సిండికేట్ గా మారిన వ్యాపారులు: మండలంలోని మద్యం దుకాణదారులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి, కృత్రిమ డిమాండ్ సృష్టించి మరీ దోపిడీకి తెరలేపారు. రాత్రి వేళల్లో మరీ ఘోరం: రాత్రి 10 గంటలు దాటిన తర్వాత నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతూ, అడిగినంత ఇస్తేనే మద్యం సీసాలు ఇస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారు.

ఎక్సైజ్' అధికారుల మామూళ్ల మత్తు? ఈ దోపిడీ ఇంత బహిరంగంగా జరుగుతున్నా ఎక్సైజ్ మరియు విజిలెన్స్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలకు తావిస్తోంది. "అధికారులకు నెలనెలా ముడుపులు అందుతుండటం వల్లే వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు" అని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

మందుబాబుల ఆవేదన: "ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం అమ్మాలని బోర్డులు పెడతారు కానీ లోపలికి వెళ్తే కథ వేరేలా ఉంటుంది. ఎంఆర్పి ధర కంటే ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే... 'నచ్చితే తీసుకో లేదంటే పో' అంటూ దుకాణాల సిబ్బంది దురుసుగా సమాధానం ఇస్తున్నారు."

ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా? ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్న త్రిపురాంతకం మద్యం వ్యాపారులపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. టాస్క్‌ఫోర్స్ తనిఖీలు: నియోజకవర్గ, జిల్లా స్థాయి అధికారులు త్రిపురాంతకంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. లైసెన్సుల రద్దు: ఎంఆర్పి కంటే రూపాయి ఎక్కువ వసూలు చేసినా సదరు దుకాణాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు, లైసెన్సులను రద్దు చేయాలి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తారో లేక ఎప్పటిలాగే 'మామూలు'గా వదిలేస్తారో వేచి చూడాలి?

బాలినేనికి బెర్త్ ఖరారు? ఒంగోలు వదిలి అక్కడి నుంచి పోటీ!



ఒంగోలు ఉష శ్రీ మే 19 :- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైసీపీని వీడి జనసేన గూటికి చేరిన సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ వచ్చేసినట్లే కనిపిస్తోంది. సోమవారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బాలినేని జరిపిన భేటీ ఇటు కూటమిలోనూ, అటు ప్రకాశం జిల్లా రాజకీయాల్లోనూ పెను సంచలనంగా మారింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాల్లో 'ఒంగోలు టైగర్'గా పేరుగాంచిన బాలినేని శ్రీనివాసరెడ్డి రూట్ మారుస్తున్నారు. జనసేనలో చేరిన తర్వాత తొలిసారి ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... బాలినేనికి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు క్లియరెన్స్ వచ్చేసిందని టాక్. అయితే, ఆయన తన సొంత గడ్డ అయిన ఒంగోలును వీడి, దర్శి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగబోతున్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది.

దర్శి వైపు చూపు.. కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా త్వరలోనే దర్శి నియోజకవర్గాన్ని జనసేనకు అప్పగించేందుకు టీడీపీ అధిష్టానం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ విద్యుత్ శాఖ మంత్రి అయిన బాలినేనిని దర్శికి పంపడం ద్వారా అక్కడ కూటమి జెండాను మరింత బలంగా పాతవచ్చనేది అధిష్టానం ఆలోచన. దీనిపై ఇప్పటికే టీడీపీ - జనసేన అగ్రనాయకత్వాల మధ్య సూత్రప్రాయంగా ఒక అవగాహన కుదిరినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవాన్ని చవి చూసినా.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెండు స్థానాలను మాత్రం గెలుచుకుంది. యర్రగొండపాలెం రిజర్వ్డ్ సీటు కాబట్టి.. దర్శిపై పట్టు సాధించి వైసీపీకి చెక్ పెట్టాలని ప్లాన్ కూటమి నేతల్లో ఉంది. కాగా దర్శి సీటును వైసీపీ కూడా చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రస్తుతం అక్కడ వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు బాగానే చూసుకుంటున్నారనే విశ్లేషకులు అంటున్నారు.

తెలుగు తమ్ముళ్లలో గందరగోళం.. దశాబ్దాలుగా దర్శిలో పార్టీ కోసం పనిచేస్తున్న టీడీపీ స్థానిక నాయకత్వానికి ఈ పరిణామం మింగుడుపడటం లేదు. బాలినేని వంటి సీనియర్ నేత హఠాత్తుగా తమ నియోజకవర్గానికి వస్తారనే ప్రచారంతో స్థానిక 'తెలుగు తమ్ముళ్లు' తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. అయితే ప్రస్తుతం అక్కడ టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన గొట్టిపాటి లక్ష్మీ ఇన్చార్జ్ గా ఉన్నారు. ఆమె పనితీరు పట్ల కొంతమంది నేతలు అసంతృప్తితో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

వెనుక ఉన్న ఆ 'ఒంగోలు సీనియర్' ఎవరు? బాలినేనిని ఒంగోలు నుంచి దర్శికి షిఫ్ట్ చేయడం వెనుక ప్రకాశం జిల్లాకు చెందిన ఒక సీనియర్ నేత చక్రం తిప్పినట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒంగోలు నియోజకవర్గంపై తన పట్టును నిలబెట్టుకోవడానికి, అక్కడ బాలినేని లాంటి బలమైన నేత ఉంటే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని భావించే సదరు సీనియర్ నేత ఈ వ్యూహాన్ని అమలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. బాలినేనిని దర్శికి పంపడం ద్వారా ఒంగోలులో తన ఆధిపత్యాన్ని శాశ్వతం చేసుకోవాలనేది ఆ నేత ప్లాన్‌గా కనిపిస్తోంది. బాలినేని ఒక సుదీర్ఘ రాజకీయ ప్రయాణం బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రకాశం జిల్లా చరిత్రతో ముడిపడి ఉంది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత ఆప్తుడిగా, బంధువుగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన బాలినేని, ఒంగోలు నియోజకవర్గాన్ని తన కోటగా మార్చుకున్నారు. వైఎస్సార్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా ఒంగోలు ఎమ్మెల్యేగా విజయం సాధించి, వైఎస్సార్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. వైఎస్సార్ మరణం తర్వాత జగన్ మోహన్ రెడ్డి కోసం మంత్రి పదవిని, కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపనలో కీలక భూమిక పోషించారు. ఒంగోలులో వరుస విజయాలతో జిల్లాలోనే తిరుగులేని నేతగా ఎదిగారు. 2019 వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా పనిచేశారు. జిల్లా రాజకీయాలను ఒంటిచేత్తో నడిపించారు. జగన్ రెండో సారి మంత్రి వర్గ విస్తరణ సమాయంలో అధిష్టానంతో పెరిగిన గ్యాప్ తో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. చివరకు వైసీపీకి గుడ్ బై చెప్పి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు.

దర్శిలో 'వాసు' మార్క్ సాధ్యమేనా? ఒంగోలు గడ్డపై ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు బాలినేని సొంతం. అలాంటి నేత ఇప్పుడు పూర్తిగా కొత్త నియోజకవర్గమైన దర్శిలో అడుగుపెట్టి.. సామాజిక సమీకరణాలు, స్థానిక టీడీపీ నేతల అసంతృప్తిని తట్టుకుని.. తన మార్క్ రాజకీయాన్ని ఎలా చూపిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా, చంద్రబాబు-బాలినేని భేటీతో ప్రకాశం జిల్లా కూటమి రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైందని చెప్పక తప్పదు. భవిష్యత్తులో ఈ సమీకరణాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయో చూడాలి?

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామివారికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

మే 19 :- శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామివారు మంగళవారం ఉదయం శ్రీగురుధాం ధర్మక్షేత్రానికి విచ్చేసిన సందర్భంగా శివశ్రీ గంటేల వెంకట రమణ గురుదంపతుల ఆధ్వర్యంలో ఘన స్వాగత మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఽ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు, అమ్మాజీ గార్ల దంపతులు, యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు గారు, శ్రీరాం కృష్ణ పవన్ గారు, శ్రీరాం కృష్ణ సిద్ధార్థ రాయ్ గార్లు చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద మహాస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికి అనంతరం గురుదమ మహా క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

మత్స్యకారులకు వేట నిషేధం పై రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు ఉష శ్రీ:మే 19:- ఉలవపాడు మండలం కరేడు పంచాయితీ అలగాయపాలెం లో మంగళవారం మత్స్యకారులకు చంద్రబాబునాయుడు మత్స్యకారులకు మాటిచ్చిన ప్రకారంగా వేట నిషేధం సమయంలో అర్హులైనటువంటి వారికి 20 వేల రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగింది. ఆ ప్రకారమే మన ప్రియతమ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు చేతుల మీదుగా మత్స్యకారులకి రూ. 20000 /-రూపాయలు ఇవ్వడం జరిగింది. కృతజ్ఞతగా చంద్రబాబు నాయుడు కి నాయకులు, మత్స్యకారులు, కార్యకర్తలు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున ఎంపీడీవో బి సురేష్ ఉలవపాడు, ఎమ్మార్వో ఏ.వి.రవి శంకర్, జేడీ, ఎఫ్డిఓ, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, మరియు తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ నేలటూరి ఆదామ్ , కన్నా ప్రసాదు, సుంకరచెంచురామిరెడ్డి, కోమట్ల వెంకటరామిరెడ్డి, వాయల శ్రీను, బాలమురళి, యానాది, పామంజీ రామదాసు, మల్లవర వెంకటరావు, పోలిశెట్టి, గుమ్మడి శ్రీను, పొడమేకల సుబ్రహ్మణ్యం, చలంచర్ల తాతయ్య, వాయల పెద్ద వెంకటేశ్వర్లు, కటారి రాజు, వాయుల వెంకటేశ్వర్లు, రామంజి ,గ్రామస్తులందరూ కూడా పాల్గొని జయప్రదం చేసినారు.

పేకాట నిర్వాహకులపై కొరడా జులిపిస్తున్న పామూరు పోలీసులు

ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. కోడి పందాలు, పేకాట లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కే అనూక్ అన్నారు. మంగళవారం వెంకటాపురం వద్ద కొందరు జూదరులు నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పామూరు ఎస్సై తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేసి ఐదుగురు వ్యక్తులను, 24,500 నగదును అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించి, ఇబ్బందులు పడవద్దు అని హెచ్చరించారు

కొలతల ప్రకారమే వేతనాలు ఎంపీడీఓ.

వలేటివారిపాలెం. ఉష శ్రీ: ఉపాధిహామీ పథకంలో కొలతలు ప్రకారమే వేతనాలు ఉంటాయని ఎంపీడీఓ వై. శంకరావు అన్నారు. వలేటివారిపాలెం మండలంలో శనివారం ఉదయం శాఖవరం గ్రామ పంచాయతీ లలో జరుగుచున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ వై. శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరును స్వయంగా పరిశీలించారు. ముందుగా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా నమోదు అయిన కూలీల హాజరును క్షేత్రస్థాయిలో ఉన్న కూలీల సంఖ్యతో సరిచూశారు. పనిచేస్తున్న ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీసి కేంద్రప్రభుత్వ పథకాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం పనుల నాణ్యతను కొలతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు అందరూ ప్రతిరోజూ ఉదయం 6.00 గంటలకు పనికి వచ్చి 4గంటలు పాటు పని చేసి వారికి కేటాయించిన పనిని పూర్తి చేయాలని తెలియజేశారు . ఉపాధి కూలీల కు ఉదయం 7.00 గంటల లోపు ఆన్లైన్ హాజరు పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేశారు . వీలైనంత ఎక్కువ మంది పనికి వచ్చేవిదంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉపాధి శ్రామికులకు ప్రభుత్వం కల్పించే వసతులు కల్పించాలని తెలియజేశారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పీ సీ షెడ్ పరిశీలించి వారికి పలు చూచనలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ మరియు సీనియర్ మేట్ నవులూరి రామకృష్ణ తదితరులు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాయి సచ్చరిత్ర 73వ వసంత వేడుకల్లో పాల్గొన్న ఉగ్ర..... మహీధర్ రెడ్డి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరుమే 19 సమరధ సద్గురు షిరిడి సాయిబాబా లీలలు, బోధనల సమ్మేళనమైన తెలుగు' సాయి సచ్చరిత్ర' గ్రంథ పఠన 73వ వసంత మహోత్సవాలు కనిగిరి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా జరిగాయి .ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,కందుకూరు మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 93 వ ఉచిత హోమియో వైద్య శిబిరం

భీమునిపట్నం, ఉష శ్రీ: స్థానిక చిన్న బజార్ డచ్ వీధిలో గల కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 93వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 75 మంది రోగులకు హోమియో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు పంపిణీ చేసారని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. జగన్నాధ రావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్. మూర్తి, కె.చంద్ర శేఖర్, కే.వి. భానోజిరావు, కే. శ్రీనివాసరావు, చంద్ర శేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూకాలమ్మ అమ్మవారి ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం

భీమునిపట్నం, ఉష శ్రీ: భీమిలి నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. విశాఖలో సింహాచలం, కనక మహాలక్ష్మి అమ్మవారి తర్వాత అంతటి ప్రాముఖ్యం గల భీమిలి నూకాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. చురకల రమణ, బర్రి రాజు, కుప్పిలి దుర్గ, రామాయణం రాజ్యలక్ష్మి, గుసివాడ ప్రవల్లిక, గరికిన సత్యం, నక్కెళ్ళ వెంకటేశ్వరరావు, దౌలుపల్లి త్రినాథరావులను సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం, వారి అభిప్రాయం తీసుకుని చురకల రమణను చైర్మన్ గా సభా ముఖంగా గంటా ప్రకటించారు. అంతకు ముందు గంటా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కురుమిన రామస్వామి నాయుడు, కైలాష్ రెడ్డి, కె. రామానాయుడు, గాడు వెంకటప్పడు, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కొప్పల రమేష్, దండి వెంకటేష్, శాఖారి శ్రీనివాస్, వై.అనిల్ ప్రసాద్, గరే గుర్నాథ్, బోని ప్రసాద్, పీవీ నరసింహం, కాకర రమణ తదితరులు పాల్గొన్నారు.

టోర్నీ విజేతగా జాలి ఫ్రెండ్స్ టీం



ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 19) సీతారామపురం మండల కేంద్రంలోని పడమట వీధి లో జరుగుతున్న శ్రీ కోదండ రామస్వామి 9వ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా సీతారామపురానికి చెందిన జాలి ఫ్రెండ్స్ టీం నిలిచింది. విజేతకు మహిళా నాయకురాలు భోగినేని సులోచనమ్మ ఏర్పాటుచేసిన 15,116 రూపాయలను,ట్రోఫీ ను టోర్నీ విజేత కు మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు అందించారు. రన్నరప్ గా నిలిచిన జైశ్రీరామ్ యూత్ టీం కు మాజీ వైస్ ఎంపీపీ రామి శెట్టి తిరుపతయ్య 10,116 రూపాయలు, ట్రోఫీ ను అందించారు. మూడవ విజేతగా నిలిచిన బెస్తకాలని కి చెందిన టీం కు స్థానికుడు బొల్లిపల్లి రంగనాయకులు 5,116 రూపాయలు, ట్రోఫీని అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా షేక్. జమీర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా భోగినేని కాశీ రత్తయ్య(గాంధీ) లు నిలిచారు.

23న ఉచిత కంటి వైద్య శిబిరం

భీమునిపట్నం, ఉష శ్రీ: ఈ నెల 23వ తేదీన భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సన్ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సన్ స్కూల్ కరస్పాండెంట్, భీమిలి నీడీ వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కంటి వైద్య శిబిరం ఉంటుంది తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స, కళ్ళజోడు ఇస్తామని స్థానిక ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పామూరు మండల సర్వేర్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం.

ఉష శ్రీ:ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. మండల సర్వేర్ బుడంగుంట్ల పవన్ కుమార్ (28) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన మండలములోని మోపాడు బంగ్లా వద్ద జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకున్నది. మండలంలో జరుగుతున్న రీ సర్వేలో పాల్గొన్న పవన్ కుమార్ తిరిగి పామూరు వస్తుండగా మోపాడు బంగ్లా వద్ద జాతీయ రహదారిపై పల్సర్ మోటార్ బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. వెంటనే పామూరు లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పుటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీరామచంద్రుని వాసుదేవరావు, వీఆర్వోలు, టిడిపి నాయకులు పామూరు ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ లు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పవన్ కుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సింగరాయకొండ మండలానికి చెందిన పవన్ కుమార్ అవివాహితుడు. ఉద్యోగం రీత్యా పామూరులో విధులు నిర్వహిస్తున్నాడు. ఏఎస్ఐ జిలాని భాష సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

దివ్యాంగత కాదు... దివ్యమైన ప్రతిభ"

యర్రగొండపాలెం ఉష శ్రీ మే 19:- బ్లైండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చిన్నయ్య ఆధ్వర్యంలో,,గానూ వై పాలెం పాఠశాలలో గాజ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన కస్తూరి, రమేష్ అనే ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైళ్లు అందజేసి, వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభతో ఇతరులకు ఆదర్శంగా నిలిచారని, పట్టుదల ఉంటే దివ్యాంగత కూడా విజయానికి అడ్డంకి కాదని ఎంఈఓ ఆంజనేయులు పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకునే అవకాశం, సహకారం వీరికి అందిస్తానని ఎంఈఓ ఆంజనేయులు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు బ్లైండ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు చిన్నయ్య మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు సమాజం మరింత ప్రోత్సాహం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు వారికి మంచి వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. నేను దివ్యాంగుడి గా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని, నాలాగ ఉన్నత చదువులు చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉండాలనే ఉద్దేశంతో ఈ సత్కారం చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను అభినందించిన పి ఎ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి.. వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవలతో సన్మానించి, అభినందనలు తెలిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఆస్బెస్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సిములు, జనరల్ సెక్రటరీ మహ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ రఫిక్, ట్రెజరర్ పుష్ప , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చెరువును చెర బట్టిన వారిపై పిర్యాదులు చేసిన చర్యలేవి?

- వందల కోట్ల విలువైన భూమి వెనక అదృశ్యశక్తి ఎవరు?
- పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు..

శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కి భూ కబ్జాల పై పిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము అని తెలిపిన హైడ్రా, రెవెన్యూ అధికారులు ఖానామెట్ ఈదుల కుంట చెరువు విషయంలో పిర్యాదులు బుట్ట దాఖలు చేయడం గమనార్హం కోట్ల రూపాయలు విలువ చేసే భూమి అన్యాక్రాంతం అవుతున్నదని మంగళవారం రోజు రంగారెడ్డి జిల్లా జయింట్ కలెక్టర్ కిరణ్మయి ఐఏఎస్ ని కలిసి. శేర్లింగంపల్లి లోని ఖానా మెట్ సర్వే నెంబర్ 7 లో గల ఈదులకుంట చెరువు లో సెల్లార్ లు తవ్వుతున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పర్వతాలు విలేకరులతో మాట్లాడుతూ.. కూకట్పల్లి సర్వే నెంబర్ పేరుతో ఖానామేట్ ఈదులకుంట చెరువులు కబ్జా చేసినా కన్స్ట్రక్షన్ యజమానిపై చర్యలు తీసుకోవాలని. శేర్లింగంపల్లి మండలశీ ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు రోజులు గడిచితే చెరువు స్థలములో బహుళ అంతస్తులు నిర్మాణం చేస్తారు. ఇప్పటికే చెరువును ఎన్ వి ఎస్ అనే.రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని ఈదులకుంట చెరువును చేరవేగంగా సెల్లార్ తోడిస్తున్నారు అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవుతున్నారు గతంలో హైడ్ర కమీషనర్ రంగనాథ్ చెరువు ను సందర్శించి ఇది ఈధులకుంట చెరువేనని డిక్లరేషన్ చేసినారు కానీ ఇప్పుడు హైడ్రా శాఖ ఎందుకు కోట్ల విలువైన చెరువును విస్మరించారో తెలియడం లేదు ఖానా మెట్ సర్వేనెంబర్ 7లో 6ఎకరాల 5గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని నిధులకుంట చెరువు గా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జానుండి కాపాడాలంటూ హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు స్థానిక ప్రజలు.దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడుసార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులకు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు. అప్పటికి చెరువు చుట్టూ ఉన్న పెన్షన్ పరిశీలించిన ఆయన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. దయచేసి చెరువును కాపాడాలని కోరుతున్నాము. తక్షణమే పనులను ఆపివేయాలి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె చందు యాదవ్, ఏఐటిసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నిరసనలు హాస్యాస్పదం: ఎమ్మెల్యే బండారు

రావులపాలెం, మే 19: వసంత ప్రభ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసనల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిక్షాలు తొక్కుతూ ధర్నాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని బండారు సత్యానందరావు విమర్శించారు. మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రజలపై ఇంధన భారం అధికంగా మోపబడిందని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు జగన్ పాలనలో డీజిల్ ధరలు 22 నుంచి 27 శాతానికి, పెట్రోల్ ధరలు 31 నుంచి 35 శాతానికి పెరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. 2019తో పోలిస్తే ఒక్క లీటర్ పెట్రోల్ ధర రూ.41 వరకు పెరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా సెస్ పేరుతో అదనపు భారం మోపిందన్నారు. అప్పట్లో ఇంధన ధరల పెంపుపై తెలుగుదేశం పార్టీ నిరసనలు చేపట్టినప్పుడు, అప్పటి మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అన్నారు. “ధరలు పెరిగితే కేంద్రం వద్ద నిరసనలు చేయాలి కానీ రాష్ట్రంలో ఎందుకు చేస్తారు?” అంటూ అప్పట్లో వైసీపీ నేతలు మాట్లాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే వైసీపీ నాయకులు రిక్షాలు తొక్కుతూ నిరసనలు చేయడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచలేదని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో దేశంలోనే అత్యధికంగా ఇంధన ధరలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవని, రోడ్లు నిర్మించకుండా “రోడ్ డెవలప్‌మెంట్ సెస్” పేరుతో పన్నులు వసూలు చేశారని విమర్శించారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే లీటరుకు రూ.5 నుంచి రూ.10 వరకు అధిక ధరలు రాష్ట్ర ప్రజలు చెల్లించాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగానే ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగాయని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ప్రతిపక్షంగా ఉనికి చాటుకునేందుకు వైసీపీ నాయకులు చేస్తున్న హడావుడిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు “డ్రామాలు” మానుకోవాలని, లేకపోతే ప్రజల్లో మరింత విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు

వైసీపీ పాలనలో దళితులపై అనేక దాడులు జరిగాయి

- వీధి సుబ్రహ్మణ్యం, డా. సుధాకర్ లపై జరిగిన అమానుష ఘటనలే ఇందుకు నిదర్శనం.
- కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.
- ఒకటి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

రావులపాలెం, మే 19, ఉష శ్రీ వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అణచివేతలు తీవ్రస్థాయిలో జరిగాయని బండారు సత్యానందరావు ఆరోపించారు. మే 19న వీధి సుబ్రహ్మణ్యం హత్య జరిగిన రోజును పురస్కరించుకుని మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి మృతదేహాన్ని ఇంటి వద్ద పడేయడం రాష్ట్రాన్ని కలిచివేసిన ఘటన అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిపై తీవ్ర ఆరోపణలు వచ్చినా అప్పటి ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అలాగే కరోనా సమయంలో పీపీఈ కిట్లు కావాలని కోరినందుకు డాక్టర్ సుధాకర్‌ను రాజకీయంగా, సామాజికంగా వేధింపులకు గురిచేశారని గుర్తు చేశారు. ప్రశ్నించిన వారిని అణచివేసే విధానమే వైసీపీ పాలనలో కనిపించిందన్నారు. దళితుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని, అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరును కూడా మార్చడం బాధాకరమన్నారు. దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలు విడుదల చేయడం, విద్యార్థులకు కార్పొరేట్ విద్య, రైతులకు యంత్ర పరికరాలపై రాయితీలు, మహిళలకు స్వయం ఉపాధి రుణాలు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ అందించి అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు.

స్త్రీనిధి ద్వారా రుణాల మంజూరుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

- 35% సబ్సిడీతో మహిళలకు భారీ ఊరట.
- మహిళల ఆర్థిక స్వాలంబనే మోడీ ప్రభుత్వ లక్ష్యం.
- బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.

మార్కాపురం ఉష శ్రీ మే 19 :- ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి పథకం (గాపీఖీవీజు) కింద బ్యాంకు రుణాలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు ఎన్‌డీఏ ప్రభుత్వం శుభవార్త అందించిందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక బలం చేకూర్చే దిశగా స్త్రీనిధి ద్వారా రుణాల మంజూరుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా చిన్న స్థాయి ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలనుకునే మహిళలు, స్వయం ఉపాధి ఆశించే యువతకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ రుణాలపై కేంద్ర ప్రభుత్వం 35 శాతం సబ్సిడీ అందించనున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా సాధికారత, సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహం, స్వయం ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మహిళలకు సలహా ఇచ్చారు.

గిరిజనుల మౌలిక సదుపాయాల కోసం గ్రామసభ

పుల్లల చెరువు, ఉష శ్రీ మే 19 మండలంలోని యంద్రపల్లి పంచాయతీ గిరిజన చెంచుకాలనీ అంగన్వాడి సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన జన్ భగీదార్ గ్రామసభలో ఎంపీడీవో మరియదాసు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నలగాటి ఆత్మానంద నాయుడు మాట్లాడుతూ మండల అభివృధి అధికారి మరియదాసు ఆధ్వర్యంలో శ్రీశైలం ఐటిడిఎ జన్ భగీదార్ ప్రోగ్రామ్ ద్వారా చెంచు కాలనీ గిరిజనుల యొక్క మౌలిక సదుపాయాల కోసం ప్రోగ్రామ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గిరిజనుల మౌలిక సదుపాయాలకోసం అందించే సేవలు సందేహాలను మరియు కొత్త విషయాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు గిరిజను ల యొక్క ఆధార్ సవరణలు, పునరుద్దరణ లు, బియ్యం కార్డుల సవరణలు అన్నదాత సుఖీభవ పథకంలో తిరస్కరణ కారణాలు, వాటిని మళ్లీ చేర్చటం గురించి సమగ్రంగా వివరించారు. అదేవిధంగా రెవెన్యూ, అటవీ వ్యవసాయ భూమి వారసత్వం విభజన వాటిని వారి కుటుంబ సభ్యులకు సంక్రమించే విధానం, వాటి కావాల్సిన పత్రాలు మరియు విధానం అందులో సందేహాలను, పుట్టిన మరియు చనిపోయిన సర్టిఫికెట్లు ఆలస్యంగా పొందే విధానం, అందుకు కావాల్సిన పత్రాలు, ఒకవేళ తిరస్కరిస్తే చేయవలసిన విధానం గురించి , బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన విషయాలు సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారులకు నగదు జమ అవడంలో గల సమస్యలను వాటి పరిష్కార విధానాలను గురించి వివరించారు. గిరిజన జనాభా పరంగా గల అనేక సమస్యలను గురించి వివరించారు.. గ్రామ సభలో మొత్తం ఐదు అర్జీలు రావటం జరిగిందని ఇంటి నిర్మాణాల గురించి 3, మరియు వితంతు పింఛన్ల గురించి 2, అర్జీలు రావటం జరిగిందన్నారు. త్వరలోనే పరిష్కరిస్తామనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకట భాస్కర్, అంగన్వాడీ సూపర్వైజర్ కె వి సుబ్బమ్మ, వైద్యాధికారి శ్రీనాథ్, గ్రామ కార్యదర్శి ఆత్మ నంద నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి, ఆధార్ సెంటర్ అధికారి, గిరిజన గూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీసీసీ చీఫ్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రకాశం జిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు

ఒంగోలు ఉష శ్రీ మే 19:- ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ హాల్లో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సారథ్యంలో జరిగిన పార్టీ నూతన చేరికల సభలో జిల్లాలోని మార్కాపురం, అద్దంకి ,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలు చెందిన గత ఎన్నికలలో వివిధ పార్టీల తరఫున పోటీ చేసిన అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు వైసిపి టిడిపికి చెందిన కార్యకర్తలు నేడు పెద్ద ఎత్తున షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పొదిలి నగర పంచాయతీకి చెందిన మాజీ వైసిపి నాయకులు ముక్కర సామ్యూల్ శేఖర్, అలాగే కందుకూర్ నియోజకవర్గం కందుకూరు పట్టణానికి చెందిన గత ఎన్నికల్లో పిరమిడ్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి చేకూరి కృష్ణారావు, గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మురళి యాదవ్, అలాగే అద్దంకి నియోజకవర్గానికి చెందిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మందపాటి శ్రీనివాసరావు తదితర పార్టీల నాయకుల సారథ్యంలో దాదాపు 30 మందికి పైగా కార్యకర్తలకు షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సి డబ్ల్యూ సి సభ్యులు పల్లంరాజు, మాజీ కేంద్రమంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్ పాలక్ వర్మ అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, ప్రకాశం జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు చందు నాయక్, ప్రకాశం జిల్లా చీూఖ× అధ్యక్షులు షేక్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

లా సెట్ ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్ సాధించిన ఆదిత్య కళాశాల విద్యార్థిని.

ఉష శ్రీ:ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. మంగళవారం నాడు వెలువడిన లాసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పామూరు ఆదిత్య జూనియర్ కాలేజ్ సెకండియర్ విద్యార్థిని ఇర్ల సాయి సరయు 1009 ర్యాంకు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు రత్నం విద్యాసంస్థల చైర్మన్ మద్దుల శ్రీనివాసులు ఆదిత్య జూనియర్ కళాశాల డైరెక్టర్ నున్న మధు నాయుడు ప్రిన్సిపల్ ముట్లూరు యశ్వంత్ పాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సాయి సరయును ఘనంగా సన్మానించారు

పేకాటనిర్వాహకులను అదుపులోకి తీసుకున్న ఎస్సై కట్టా అనూక్.

ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. పామూరు మండలంలోని దూబగుంట పంచాయతీ పరిధిలో గల వెంకటాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని సిబ్బందితో దాడి జరిపి వారిని అదుపులోకి తీసుకొని 24500 రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై కట్టా అనూక్ తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ పేకాట జూదం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని నిర్వాహకులు ఎంతటి వారైనా తాము తీసుకోబోయే చర్యలకు బాధ్యత వహించవలసి వస్తుందని ఎస్ఐ హెచ్చరించారు మండలంలోని బాధ్యత గల పౌరులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను తమకు తెలియపరచాలని అట్టివారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై కోరారు పేకాట జూదం కోడిపందాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఘర్షణలు జరిగే అవకాశాలు ఉన్నట్లు అటువంటివి నిర్వహించిన ప్రోత్సహించిన కఠినచర్యలు తప్పవని ఎస్ ఐ కట్టా అనూక్ హెచ్చరించారు

రోడ్డుపై గేదె అడ్డు రాగా ప్రమాదంలో మరణించిన సర్వేర్ బుడం గుంట్ల పవన్ కుమార్

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మండలానికిమండల సర్వేయర్ గా పనిచేస్తున్నటువంటి బుడంగుంట్ల పవన్ కుమార్ వయసు 29 సంవత్సరాలు తండ్రి పేరు పరస రామరాజు, కులం భట్రాజు అనే అతను రీ సర్వేలో భాగంగా బొట్లగుడూరు వెళ్లి సర్వే చేసుకొని తిరిగి ఆఫీసుకు వేళ్ళుతుండగా మార్గ మధ్యలో మోపాడు బంగ్లా క్రాస్ రోడ్డు దగ్గరకి వచ్చేసరికి అకస్మాత్తుగా గేదె అడ్డు రావటం వలన ఆ గేదెను తప్పించే క్రమంలో రోడ్డుపై పడి హెల్మెట్ లేకపోవడం వలన తలకు బలమైన గాయం కాగా అక్కడి నుండి చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు లో పామూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని వచ్చేసరికి చనిపోయినాడు కావున ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసే వాళ్లు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పామూరు పోలీస్ వారు సూచించారు.

జనాభా పెరుగుదల తప్పనిసరి: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు ఉష శ్రీ మే 19 :- గతంలో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించిన చంద్రబాబు, ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ పరిణామాల నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్మెంట్ అత్యవసరమని ఏపీ కూటమి ప్రభుత్వం భావిస్తోందని జనాభా తగ్గితే భవిష్యత్తులో రాష్ట్రంలో వర్క్ ఫోర్స్ కొరత ఏర్పడి అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు ఈ కార్యాచరణ చేపట్టిందని ఆర్థిక ప్రగతి, సామాజిక సమతుల్యత, భవిష్యత్తు తరాల బాగు కోసం జనాభా వృద్ధి తప్పనిసరని, వ్యూహం మార్చామని కూటమి ప్రభుత్వం గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల.అశోక్ రెడ్డి తెలిపారు.

డబల్ రిజిస్ట్రేషన్ల చేస్తే కఠిన చర్యలు

దస్తావేజు లేఖర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పోలీసులు

మార్కాపురం ఉష శ్రీ మే 19 :- మార్కాపురంలో ఇటీవలన భూ సమస్యలు ఎక్కువయ్యాయని దస్తావేజు లేఖరులు డబల్ రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ . అల్తాఫ్ హుస్సేన్ హెచ్చరించారు. మంగళవారం మార్కాపురం లోని దస్తావేజు లేఖరులు (డాక్యుమెంటు రైటర్లు) తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ లో పరదర్శకంగా వ్యవహరించాలన్నారు. క్రయ, విక్రయదారులకు తెలియకుండా డబల్ రిజిస్ట్రేషన్లు చేస్తే సహించేది లేదన్నారు. దొంగ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లకు రిజిస్ట్రేషన్లు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిన్న పొరపాటుతో జీవితాంతం ఇరువర్గాలు నాశనమయ్యే అవకాశం ఉందన్నారు. కనుక డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో 1ఎ, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం, ఈసీలను పరిశీలన చేసుకొని రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఇక మీదట మార్కాపురంలో రిజిస్ట్రేషన్లు జరిగి పోలీసులకు ఫిర్యాదులు వస్తే కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విశ్వనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN